నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా అల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాకేశ్ గౌడ్ తెలిపారు. ఐ దూల్క్ భాగంగా 11 కె.వి. అయ్యప్ప సొసైటీ ఫీడర్ పరిధిలోని రుచి టిఫిన్ సెంటర్ సమీపంలో, ప్లాట్ నం.ర్ 450 నుంచి 490 వరకు, చందానాయక్ తండా, బాలాజీ టెంపుల్ వీధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, 11 కె,వి. సర్వే ఆఫ్ ఇండియా ఫీడర్ పరిధిలోని రోడ్ నం.45 నుంచి 55 అయ్యప్ప సొసైటీ వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు ఏఈ తెలిపారు.

చందానగర్ సబ్ స్టేషన్ పరిధిలో..

ఫీడర్ మరమ్మతుల కారణంగా చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో పలుచోట్ల సరఫరా తాత్కాలికంగా నిలిపినట్లు ఏఈ దీప్తి తెలిపారు. 11 కె.వి. మదీనగూడ ఫీడర్ పరిధిలోని రామకృష్ణ నగర్, కల్కి అపార్ట్‌మెంట్స్, మదీనగూడ మసీద్ ఏరియా, ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్స్ ఏరియా లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11 కె.వి. ఆల్విన్ ఫీడర్ పరిధిలోని మైత్రినగర్ ఫేస్ – 2, మవానగూడ విలేజ్ పార్ట్, పైపులైన్ రోడ్డులో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగనుందని ఏఈ తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ : విద్యుత్ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బాలాజీ నగర్ సెక్షన్ ఏఈ భీమలింగప్ప తెలిపారు. నేడు ఉదయం10:30 నుంచి 11:30 గంటల వరకు మూసాపేట్, గూడ్స్ షెడ్ రోడ్, జె.పి.నగర్, ఎస్పీ నగర్, ప్రగతి నగర్ రోడ్ నెంబర్ 1, 2 ,3 ,4లలో మధ్యాహ్నం 2:30 నుంచి 3:30 గంటల వరకు పుల్లారెడ్డి కాంపౌండ్, వాసవి కాలనీ, అంజయ్య నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

దుండిగల్, : 33/11 కె.వి. ప్రశాంతిహిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కె.వి. శ్రీనివాస కాలనీ ఫీడర్, 11 కె.వి.పాండురంగ ఫీడర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తీగలకు అడ్డుగా వచ్చిన చెట్లకొమ్మల తొలగింపు కారణంగా బుధవారం ఉదయం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. నిజాంపేట ఎన్టీఆర్ నగర్, 191 కాలనీ, శ్రీనివాస కాలనీ, ఆదిత్య లగూన్, తిరు సంకల్ప, శ్రీ బాలాజీ లే అవుట్, లేక్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజునాయక్ తెలిపారు.

సమన్వయ లోపంతోనే సమస్యలు

దిల్‌కుష్ నగర్‌లో అన్ని విభాగాల అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్ : జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారుల సమన్వయ లోపంతోనే సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బాలానగర్ డివిజన్‌లో అన్ని విభాగాలు అధికారులు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో కలిసి పర్యటించారు. దిల్‌కుష్ నగర్‌లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, విద్యుత్ హై టెన్షన్ లైన్ సమస్య, పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. బాలానగర్ వార్డు కార్యాలయంలో సమీక్షా సమావేశంలో వినాయక నగర్, సాయి నగర్, కల్యాణ్ నగర్, రాజు కాలనీ, సీబీఆర్ నగర్, ఫిరోజ్‌గూడ ప్రాంతాల బస్తీలు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందజేశారు. వినతులను సంబంధిత అధికారులకు అందజేసి పనులు కార్యరూపం దాల్చేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ.. జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య కొనసాగుతున్న సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారిందన్నారు. జలమండలి అధికారులు అభివృద్ధి పనుల విషయంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో సహకరించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. జలమండలి అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోరు, వారు పరిష్కరించరు ఇలాగైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

బాలానగర్ డివిజన్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. బాలానగర్‌లో ప్రధానంగా ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల ట్రాఫిక్ సమస్యను నివారించామన్నారు. తాగునీటి పైపులైన్లు వేసి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిధులు ఎలా తీసుకురావాలో తనకు తెలుసని అధికారులు నివేదికలు తయారు చేసి సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సంబంధిత అధికారులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వకుండా లబ్ధిదారులంటూ వారి ఫొటోలు సేకరించడంతో ఆశలు పెంచుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇల్లు అంటే ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకునేందుకు ఉపయోగపడే పథకాన్ని ఇందిరమ్మ ఇల్లు పథకం అంటారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరినీ లబ్ధిదారులుగా గుర్తిస్తూ వారి ఫొటోలు సేకరిస్తూ అందరూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికయ్యారంటూన మోసం చేస్తున్నారన్నారు.

మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్యలు, కమ్యూనిటీ హాళ్ల మరమ్మతులు, శ్మశాన వాటికల మరమ్మతులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, జలమండలి, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగం అధికారులు, నాయకులు కార్యకర్తలు కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేస్తాం

స్కూల్ వ్యాన్ ధ్రువపత్రాలు చూస్తున్న ఎంవీఐ శీనుబాబు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ : ఫిట్‌నెస్ లేని స్కూల్, కాలేజ్ బస్సులను సీజ్ చేస్తామని కూకట్‌పల్లి ఎంవీఐ శీనుబాబు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో.. కేపీహెచ్‌బీ కాలనీలో పలుచోట్ల స్కూల్, కాలేజీ బస్సులను తనిఖీలు చేసి, ఫిట్‌నెస్‌లేని ఓ కళాశాల బస్సును సీజ్ చేశారు. ఎంవీఐ శీనుబాబు మాట్లాడుతూ.. రోడ్లపై తిరుగుతున్న వాహనాలన్నింటికీ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలన్నారు.స్కూల్, కాలేజీ బస్సులను తనిఖీ చేస్తున్నామని, నిబంధనల ప్రకారం లేకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా..

లైట్‌హౌస్ కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సమీక్షా సమావేశంలో పాల్గొన్న లైట్‌హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ చైర్మన్ డా.గణేశ్ నటరాజన్

మాదాపూర్, జూన్ 10: యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరిచే దిశగా అడుగులు వేస్తున్నట్లు లైట్‌హౌస్ కమ్యూనిటిస్ ఫౌండేషన్ చైర్మన్ డా. గణేశ్‌నటరాజన్ అన్నారు. హైదరాబాద్‌లోని అన్ని లైట్‌హౌస్ కమ్యూనిటీస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల విస్తరణపై మంగళవారం చందానగర్ హుడా కాలనీలోని లైట్‌హౌస్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. గణేశ్‌నటరాజన్ మాట్లాడుతూ.. నగర యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచే దిశగా సెంటర్ అడుగులు వేస్తున్నదన్నారు. నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి, కెరీర్ రెడినెస్ ప్రోగ్రాంలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లైట్‌హౌస్ కమ్యూనిటీస్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పాదయాత్ర

పాదయాత్రలో భాగంగా ఆస్‌బెస్టాస్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 10 : అస్‌బెస్టాస్ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అస్ బెస్టాస్ కాలనీలో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

కాలనీలో విద్యుత్ దీపాలు వెలుగడం లేదని, డ్రైనేజీ మ్యానుహోల్స్ ఎత్తు పెంచాలని, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, వృద్ధాప్య, వితంతు పింఛన్లు ఇప్పించాలని ప్రజలు కార్పొరేటర్‌ను కోరారు. వర్షం నీటి ఓపెన్ కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, కొత్త డ్రైనేజీ లైన్‌ను ఏర్పాటు చేయాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికుల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కాలనీలో ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సతీశ్, జీహెచ్‌ఎంసీ ఏఈ ప్రసన్న, సీఓ సుజాత, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్ రెడ్డి, ఎంటామాలజీ నరేశ్, ఆర్టికల్చర్ ప్రియాంక, స్ట్రీట్ లైట్స్ భద్రయ్య, కాలనీ అధ్యక్షుడు నరేశ్, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంతోష్, ప్రభాకర్, రఫీ, మున్నా, దీపక్, పుష్ప, లక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

కుత్బుల్లాపూర్, జూన్ 10 : వృద్ధుడు అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. జీడిమెట్ల డివిజన్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న బాలే శ్రీనివాసరావుకు మాటలు రావు. ఈనెల 6 న సాయంత్రం బయటకు వాకింగ్‌కు వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతకడంతోపాటు తెలిసిన వారికి వాకబు చేసిన ఫలితం లేకపోవడంతో బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

తులసినగర్ అభివృద్ధికి కృషి

అల్లాపూర్ : తులసినగర్ కాలనీ సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. తులసి నగర్ సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన అధ్యక్షుడు అంకిత్ సింగ్ మంగళవారం కార్పొరేటర్‌ను వార్డు కార్యాలయంలో కలిశారు. తులసినగర్‌లోనెలకొన్న సమస్యలను కార్పొరేటర్‌కు అంకిత్ వివరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వీరారెడ్డి, పాండు యాదవ్, విజయ్ కుమార్, మల్లికార్జున్, శ్రీకాంత్, చింటు, దామోదర్, మహిపాల్, కిషన్ సింగ్, దుర్గా రామ్, రాజు, నాతురామ్, రామారావు, శ్రీనివాస్, బంటి, మనోజ్, దశరథ్‌సింగ్, ఉమేశ్, జయశ్రీ, సుజాత, సుమలత, దుర్గ, జయ, అరుణ పాల్గొన్నారు.

వాహనదారుడిని బెదిరించి డబ్బు వసూలు

మియాపూర్ : ఓ ద్విచక్ర వాహనదారుడిని గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటన మియాపూర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ్‌నగర్ ఏ– బ్లాక్ చెందిన మొహమ్మద్ ఖాసిం గ్లాస్ వర్క్ కార్మికుడు. ఈనెల ఏడవ తేదీన ప్రేమనగర్ ఏ – బ్లాక్ లో విధులు ముగించుకొని రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళుతుండగా శ్మశానం వద్ద గుర్తు తెలియని ముగ్గురు అడ్డగించారు అతడి వద్ద ఉన్న ఫోన్ తీసుకోవడంతో పాటు డబ్బులు ఇవ్వాలని బెదిరించి శారీరకంగా వేధించారు. వారి బెదిరింపులకు భయపడ్డ బాధితుడు తన సోదరుడికి ఫోన్ చేసి గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన స్కానర్‌కు రూ.17,000 బదిలీ చేయించాడు. ఖాసింను గుర్తుతెలియని వ్యక్తులు వదిలివేశారు. ఈ ఘటనపై మియాపూర్ పీఎస్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

సమస్యల పరిష్కారానికి కృషి



తన వద్దకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

దుండిగల్ : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్దకు వచ్చిన లెనిన్ నగర్, భూదేవిహిల్స్ ప్రజలతో కలిసి హిందూ, ముస్లింల శ్మశానవాటిక సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. లెనిన్ నగర్, భూదేవి హిల్స్ ప్రజలు కుల, మతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి, అతి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు..

13 నుంచి.. లులు మాల్‌లో లైవ్ బాక్సింగ్ పోటీలు

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీలోని లులు మాల్‌లో 13 నుంచి లైవ్ బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తామని మాల్ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ తెలిపారు. మూడు రోజుల కార్యక్రమంలో 36 మంది పాల్గొంటారని, సాయంత్రం 4 నుంచి 9:30 గంటల వరకు పోటీలు ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల, మలక్ పేట ఎమ్మెల్యే బలాల, ఎమ్మెల్సీ కవిత, సినీ నటులు సుమన్, నితిన్ హాజరుకానున్నట్లు తెలిపారు. పోటీలను ఉచితంగా తిలకించవచ్చని తెలిపారు.

మురుగు కనని అధికారులు దుర్వాసనతో అవస్థలు



మియాపూర్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ ప్రధాన రహదారి వెంట మురుగునీరు ప్రవహిస్తోంది. వాహనదారులు, పాదచారులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగించే రహదారి వెంట నెలకొన్న మురుగు దుస్థితిని అధికారులు గుర్తించక పోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సమీపంలో పెద్ద ఎత్తున డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టారు. అయినప్పటికీ మురుగునీరు రహదారి వెంట ప్రవహిస్తున్నడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

నేడు హౌసింగ్ బోర్డు స్థలాల వేలంపాట

అమ్మకానికి పెట్టిన హౌసింగ్ బోర్డు స్థలంలో ఏర్పాటుచేసిన బోర్డు

కేపీహెచ్‌బీ కాలనీ : రాష్ట్ర హౌసింగ్ బోర్డు వెస్ట్రన్ డివిజన్ (కేపీహెచ్‌బీ కాలనీ) లోని హౌసింగ్ బోర్డు ఖాళీ స్థలాలను విక్రయించేందుకు ఏర్పాటు చేసినట్లు వెస్ట్రన్ డివిజన్ ఈఈ కే కిరణ్ బాబు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ మండలి కార్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. కాలనీ 9,15 పేజ్‌లో గుర్తించిన18 ఖాళీ స్థలాలకు.. కేపీహెచ్‌బీ కాలనీ1,2 పేజ్‌లోని హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్‌లో వేలంపాట నిర్వహిస్తామన్నారు. కైత్లాపూర్‌లోని 36.16 గజాల ప్లాటుకు 1 చదరపు గజం ధర రూ. 80 వేలుగా.. 7వ పేజ్ లోని నివాసం ప్లాట్లకు చదరపు గజం ధర రూ.1.25 లక్షలుగా.. వాణిజ్య ప్లాట్‌కు చదరపు గజం ధర రూ. 1.50 లక్షలు గా నిర్ణయించడం జరిగిందన్నారు. కైత్లాపూర్ ప్లాటుకు రూ. 5 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ (బయానా), కాలనీ 7వ పేజ్ ప్లాట్లకు రూ.10 లక్షల డిమాండ్ డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)తో వేలంపాటకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. నేడు ఉదయం 9:30 నుంచి11 గంటల వరకు.. డీడీతో సంబంధిత అధికారులను కలిస్తే వేలం పాటలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న అశోక్ ఓంకార్

మియాపూర్ : రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు (ఏఐఎఫ్‌డీఎస్) మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీస్‌లో 2వ రోజు కొనసాగాయి. ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం 17 యూనివర్సిటీలను అభివృద్ధి చేసే బదులుగా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని పొంతనలేని చర్యలు చేపడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ నిధులు 8 వేల కోట్లు బకాయిలు విడుదల చేయకపోవడంతో 13 లక్షల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 12 ఎస్సీ గురుకులాల జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఇంజినీరింగ్ ఫీజులు పెంచే ఆలోచన మానుకొని సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని ఓంకార్ డిమాండ్ చేశారు. కేజీ టూ పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలనీ, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని ఇందుకోసం సమరశీల పోరాటాల నిర్మించాలని పిలుపు నిచ్చారు . శిక్ష తరగతులలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన గడ్డం నాగార్జున రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మలోతు జబ్బార్ నాయక్, జాతీయ కమిటీ సభ్యులు డక్క కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు టెంకటి కుమార్, గడ్డం శ్రీకాంత్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మార్త నాగరాజు, పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి, కీర్తన, వేణు పాల్గొన్నారు.

మియాపూర్ : వివేకానంద నగర్ డివిజన్, రామకృష్ణ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. మూడోసారి అధ్యక్షుడిగా మధు, కోశాధికారిగా రాజు విజయం సాధించారు. నూతన ప్రతినిధులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్‌రావు అభినందించారు. సీనియర్ ఉద్యమకారులు నాయకులు మాచర్ల భద్రయ్య, కాలనీవాసులు కృష్ణ, రవి కాంత్‌గౌడ్, నవీన్‌రావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు. టమాట 27, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 25, కాకర 42, బీర 40, క్యాబేజీ 15, ఫ్రెంచ్ బీన్స్ 75, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 28, దొండ 23, చిక్కుడు 65, గోరుచిక్కుడు 40, బీట్ రూట్ 23, క్యాప్సికం 70, ఆలు 25, కీర 23, దోస 21, సోర 12, పొట్ల 25, కంద 50, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 30, పొప్పడి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

జంటహత్యల కేసులో వీడిన మిస్టరీ..

విలేకరులకువివరాలను వెల్లడిస్తున్న డీసీపీ శ్రీనివాస్

బండ్లగూడ : రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని బుద్వేల్ జనచైతన్య కాలనీలో గురువారం జరిగిన జంటహత్య కేసులో మిస్టరీ వీడింది. తనను ఉద్యోగంలో నుంచి తొలగించారన్న కక్షతోనే మాజీ డ్రైవర్.. వృద్ధ దంపతులను హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రధాన నిందితుడు మహమ్మద్ షకీల్ సల్మాన్‌తో పాటు అతడితో వచ్చిన మహమ్మద్ ముజీవుద్దీన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 5న జనచైతన్య కాలనీలోని ఆర్బిస్ రెసిడెన్సీలోని ఫ్లాట్ – 502లో నివసిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ జనరల్ మేనేజర్ షేక్ అబ్దుల్లా (70), ఆయన భార్య మాజీ లెక్చరర్ రిజ్వానా(65) హత్యకు గురైన విషయం తెలిసిందే. గతంలో రెడ్‌హిల్స్‌లో నివాసమున్నవారు ఇటీవల బుద్వేల్ జనచైతన్య కాలనీలో ఫ్లాట్ కొనుగోలుచేసి అందులో ఉంటున్నారు. వారివద్ద మహమ్మద్ షకీల్ సల్మాన్ డ్రైవర్‌గా పని చేసేవాడు. అతని ప్రవర్తన నచ్చకపోవడంతో 8 నెలల క్రితం తీసేశారు. తనను ఉద్యోగంలో నుంచి తీసేశారనే కోపంతో వారిపై కక్ష పెంచుకున్నాడు. తన స్నేహితుడు మహమ్మద్ ముజీబుద్దీన్ దగ్గర సల్మాన్ రూ.40 వేలు తీసుకున్నారు. డబ్బులు ఇస్తానని ముజీబుద్దీన్‌ను తీసుకుని ఈ నెల 4న రెడ్ హిల్స్‌కు వెళ్లగా.. షేక్ అబ్దుల్లా బుద్వేల్‌కు షిఫ్ట్ అయ్యారని తెలిసింది. వెంటనే జనచైతన్య కాలనీకి వచ్చి షేక్ అబ్దుల్లా ఇంటిని చూసి లోనికి ఎలా వెళ్లాలని రెక్కీ నిర్వహించారు. ఈనెల 5న సాయంత్రం 5 గంటలకు షకీల్ సల్మాన్ బుర్ఖా ధరించి, ముజీబుద్దీన్ మాస్క్ ధరించి వాచ్‌మన్ రాజేశ్ వద్దకు వెళ్లి పొలం వద్ద నుంచి అలీ వచ్చారని షేక్ అబ్దుల్లాకు సమాచారం ఇచ్చారు. షేక్ అబ్దుల్లా క్లియరెన్స్ ఇవ్వడంతో వారిద్దరు లోనికి వెళ్లారు. సల్మాన్ తనవెంట తెచ్చుకున్న కత్తితో షేక్ అబ్దుల్లాను పొడిచాడు. ఈ హఠాత్తు పరిణామాన్ని చూసిన ముజీబుద్దీన్ అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. అడ్డు వచ్చిన భార్య రిజ్వానాను దారుణంగా పొడిచి చంపాడు. నిందితుడు సల్మాన్ కొద్దిసేపు అక్కడే ఉండి మృతుడి జేబులో నుంచి రూ.600 తీసుకొని పారిపోయాడు.

సమాచారం అందుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి.. ప్రధాన నిందితుడు సన్మాన్‌తోపాటు అతడితో వచ్చిన ముజీబుద్దీన్‌ను అరెస్ట్ చేశారు. సమావేశంలో ఏసీపీ తులా శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు క్యాస్ట్రో, ప్రశాంత్, సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **HAASYA BATHULA** D/o. Late RAJASEKHAR BATHULA (Aadhaar No. 7758 5271 7339), R/o. Hyderabad, Telangana State is purchasing the Property bearing **Plot No